

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పేదలకు సేవలందించని శ్రీపాద ట్రస్టు

- కులాలను వాడుకోవడం తప్ప.. కష్టాల్లో సాయం చేయని దుద్దిళ్ల కుటుంబం
- డాక్టర్ సీటు వచ్చిన పేదిటి బిడ్డకు సాయం ఎందుకు అందించడం లేదో సమాధానం చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, ఫిబ్రవరి 25: మంథని నియోజకవర్గంలోని పేదలకు ఎలాంటి సేవలందించకుండా శ్రీపాద ట్రస్టు కొనసాగుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని రాజగృహలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కులాలను వాడుకోవడం తప్ప కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడం దుద్దిళ్ల కుటుంబాన్ని తెలియదని విమర్శించారు. కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న అనే పేదింటి బిడ్డకు మెడికల్ సీటు వచ్చిందన్నారు. ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని, తన తండ్రి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడని.. ఆర్థిక సాయం చేయాలని నెల క్రితం సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలు చక్కర్లు కొట్టాయన్నారు. రెండు రోజుల క్రితం శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారన్నారు. కాంగ్రెస్ నాయకులకు పేదింటి బిడ్డ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా ఆ పేదింటి బిడ్డకు సాయం చేస్తారని అనుకున్నామని, కానీ అలాంటి ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండలం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి మెజార్టీ ఇచ్చే కాటారం మండలంలోని ఏ ఒక్కరికైనా సాయం చేశారా అని ప్రశ్నించారు. కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇవ్వడంలో కాటారమే కీలక పాత్ర పోషించిందన్నారు. అలాంటి కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ బీద బిడ్డ తనకు సాయం చేయాలని కోరితే సాయం చేయకపోవడం బాధకరమన్నారు. తాను ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌గా పని చేసిన పదేళ్ల కాలంలో మెడికల్ సీట్లు వచ్చిన ఐదుగురు విద్యార్థులకు ఫీజు కట్టానని, మరి కొంత మంది బీద బిడ్డలకు అమెరికా వెళ్లేందుకు సాయం చేశానని గుర్తు చేశారు. కానీ తనపై అబద్ధాలు, అభాండాలు వేసి సమాజానికి దూరం చేశారన్నారు. జ్యోత్స్న మెడికల్ సీటు కోసం తాను సాయం చేయలేని పరిస్థితిలో ఉన్నానని, ఆ కుటుంబం తనను క్షమించాలన్నారు. అనేక ఏండ్లుగా అమెరికాలోనే ఉంటున్న దుద్దిళ్ల కుటుంబం తమ ఏ సంస్థ ద్వారానైనా పేద బిడ్డకు సాయం చేసే అవకాశం ఉన్నా, ఆ ఆలోచన చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి ఆలోచన చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, ఎగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, సమ్మయ్య, ఆకుల రాజబాబు, పుప్పాల తిరుపతి పాల్గొన్నారు.

వేములవాడ జాతరకు సింగరేణి రెస్క్యూ బృందం

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 25: వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకల్లో తమ సేవలను అందించడానికి రామగుండం రెస్క్యూ బృందం మంగళవారం బయలుదేరి వెళ్లింది. ఆలయ ఈవో విజ్ఞప్తి మేరకు సీ అండ్ ఎండీ ఆదేశాల మేరకు 18 మందితో కూడిన రెస్క్యూ బృందం వేములవాడకు వెళ్లారు. మూడు రోజుల పాటు సేవలు అందించనున్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



పెద్దపల్లి : బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

జూలపల్లి : ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ. 50వేల చెక్కు అందజేత

పెద్దపల్లి, ఫిబ్రవరి25: కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఎళ్లవేళలా అండగా ఉంటుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఎలిగేడు మండల ఇన్‌చార్జి కవ్వంపల్లి అనిల్ ఇటీవల మృతి చెందగా, మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పెద్దపల్లి నియోజక వర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా రూ. 50వేల చెక్కును మృతుని భార్యకు అందజేశారు. మృతి చెందిన అనిల్ కుటుంబానికి తన వంతు సాయంగా రూ. 50వేలు ఇస్తానని ప్రకటించారు. సంకెళ్ల లక్ష్మణ్, ఖాదర్, లవన్ ముందుకు వచ్చి రూ. 50వేలు విరాళంగా సేకరించి మృతుని కుటుంబానికి అందించడం అభినందనీయమన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమ నిధి

బీఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమ నిధి ప్రతి కార్యకర్తకి భరోసా ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమ నిధి కార్యక్రమాన్ని తన పుట్టిన రోజున ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మోహన్‌రావు, బాలాజీ రావు, సంపత్ యాదవ్, లక్ష్మణ్, ఖాదర్, లవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీఎంఆర్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. నియోజక వర్గంలోని బీర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పెద్దపల్లి తరలివచ్చి మనోహర్‌రెడ్డితో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి కమాన్ రాస్తా వద్ద కేక్ కట్ చేశారు. జెండా రాస్తా వద్ద అన్నదానం చేశారు. పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పెద్దపల్లి మాజీ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, నాయకులు మార్కు లక్ష్మణ్, కొయ్యడ సతీశ్, ముత్యాల రాజయ్య, సలేంద్ర రాములు, మొబిన్, పెంచాల శ్రీధర్, లైసెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలపల్లి, ఫిబ్రవరి 25 : మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పలు ఆలయాల్లో పూజలు చేశారు. ఒక్కో పుట్టిన రోజుకు గుర్తుగా 72 కొబ్బరికాయలు కొట్టారు. మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, కార్యకర్తలు, కలిసి ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మేచినేని సంతోష్ రావు, గొడిశెల రవి, అడప లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, నాయకులు లోక రవీందర్‌రెడ్డి, లాల్‌మహ్మద్, పొలగాని సతీశ్, కొత్త శ్రీధర్, కొప్పుల శ్రీధర్, కన్నం రమేశ్, పసునూటి శ్రీనివాస్, సిరిపురం సత్యం, జంగం సతీశ్, తొగరు శ్రీనివాస్, నాడెం శ్రీధర్, అంకూస్, గుమ్మడి రాజిరెడ్డి, మెండె మల్లేశం పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 25: తొగర్రాయి, చిన్నకల్వల, గర్రెపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్క శంకర్‌రెడ్డి, క్యాదాసి చంద్రమౌళి, రామారావు, గుర్రం భూమయ్య, గౌరవెల్లి కృష్ణారావు, గుర్రం శ్రీనివాస్, బొంగొని కుమార్, వడ్కపూర్ అంజనేయులు, సంపత్, గుర్రం సత్తయ్య, బండి తిరుపతి, మేరుగు అంజయ్య ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి25: మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు, అన్నిగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, బీఆర్ఎస్ నాయకులు నిదానపురం దేవయ్య, బండ రవీందర్‌రెడ్డి, బుర్ర సదానందం, జెట్టి దేవయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్, ఇబ్రహీం, ఒడ్నాల శ్రీనివాస్, మాదాసి రాంచంద్రం, సారంగపాణి, తీగల నాగరాజు, ధర్మల రవి, కూకట్ల నవీన్‌యాదవ్, గూడెపు కిరణ్, నరెడ్ల సదయ్య, గొడుగు మల్లేశ్. కూస హరీశ్,గూడెపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 25: ఓదెల మల్లన్న ఆలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పూజలు చేశారు. నాయకులు కనికిరెడ్డి సతీశ్, ఐరెడ్డి కిషన్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, పోలోజు రమేశ్, బోయ సదానందం, బోడకుంట నరేష్, చింతం మొగిలి, వెంకటస్వామి, రాచర్ల కుమార్, తీర్థాల కుమార్ పాల్గొన్నారు. బ్యాంకాక్ పర్యటనలో ఉన్న పలువురు బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మీద ఉన్న అభిమానం తో అక్కడ దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.

ఎలిగేడు,పిబ్రవరి 25: మండల కేంద్రంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. .ఇక్కడ మాజీ ఎంపిపీ స్రవంతి మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు రాచర్ల కొండయ్య, కుమార్,పెద్ది సమ్మయ్య పాల్గొన్నారు.

ఆదాయపు పన్నుపై అవగాహన

గోదావరిఖని, ఫిబ్రవరి 25: ఆర్జీ-1 జీఎం కార్యాలయ సమావేశ హాల్‌లో మంగళవారం ఆదాయపు పన్ను ప్రణాళికపై ఐసీఐసీఐ బ్యాంకు టాక్స్ ప్లానింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించింది. సింగరేణి ఉద్యోగుల ఆదాయపు పన్ను మినయింపు ప్లానింగ్, ఉద్యోగుల వ్యక్తిగత, హౌసింగ్, ఎడ్యుకేషన్ రుణాల ట్యాక్స్ నుంచి మినయింపుపై అవగాహన కల్పించారు. ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్ , డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఫైనాన్స్ డీజీఎం ధనలక్ష్మీ బాయి, సీనియరన్ పీవో హన్మంతరావు, సారంగపాణి, ఐసీఐసీఐ బ్యాంకు జోనల్ హెడ్ సతీశ్ పాల్ రెడ్డి, రీజియన్ హెడ్ రవీందర్‌రావు, బ్రాంచీ మేనేజర్ హుస్సేన్, సీఏ రాజ్‌కుమార్ ఉన్నారు.

మృతుని చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న ఈశ్వర్

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

ధర్మారం,ఫిబ్రవరి25 : గోపాల్‌రావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్త కొడిపెల్లి విజయ్ కుమార్ కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల విజయ్ కుమార్ గుండెపోటుతో చనిపోయాడు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. మృతుడి ఫొటోపై పూలు చల్లి నివాళులర్పించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ భారత స్వామి, పార్టీ నాయకులు పూస్కూరు రామారావు, మిట్ట తిరుపతి, సందినేని కొమురయ్య, ఆవుల శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

గోదావరిఖని, ఫిబ్రవరి 25: ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందని, భవిష్యత్ మనదేనని.. కలిసికట్టుగా అందరం బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కండేయ కాలనీలో నిర్వహించిన బీఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ విసృతస్థాయి సమావేశంలో కోరుకంటి చందర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాక్షేత్రంలో తీసుకోవాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతలు, శ్రేణులతో సుదీర్ఘంగా చర్చించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మూల విజయారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, మాజీ కార్పొరేటర్లు పెంట రాజేశ్, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి, ముదాం శ్రీనివాస్, నాయకులు గోపు అయిలయ్య యాదవ్, మురళీధర్‌రావు, అచ్చెవేణు, నూతి తిరుపతి, రాకం వేణు, జెవి రాజు, బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులకు ఓట్లడిగే నైతిక హక్కు లేదు

ధర్మారం,ఫిబ్రవరి25: కేంద్రం నుంచి రాష్ట్రానికి నయా పైసా తేని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్‌కు ఎమ్మెల్సీ ఓట్లడిగే నైతిక హక్కు లేదని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. ధర్మారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చిన నిధులెన్నో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ముత్తారం, ఫిబ్రవరి 25: అడవిశ్రీరాంపూర్, ముత్తారం, మచ్చుపేట్‌లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి అనూష మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. నిర్ణీత ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని సూచించారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు తప్పనిసరిగా కొనుగోలు రశీదు ఇవ్వాలని ఆదేశించారు.

'శ్రీవాణి' వార్షికోత్సవ సందడి

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 25: సుల్తానాబాద్‌లోని శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవం, సెకండియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నర్సయ్యపల్లిలోని ఓ గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించారు. కళాశాల చైర్మన్ రేకులపల్లి విజయ వేడుకలను ప్రారంభించారు. 2023-24లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ విద్యా సంవత్సరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ బాలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

మంథని, ఫిబ్రవరి 25: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాల సాధనకు శ్రమించాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ సూచించారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తున్నాని తెలిపారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, సూచించారు. సమాజం గర్వించే పౌరులుగా ఎదగాలన్నారు. సయ్యద్ సలీం, అంబరీశ్, అధ్యాపకులు, పాల్గొన్నారు

మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

గోదావరిఖని, ఫిబ్రవరి 25: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్ కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో తమ పదవులకు రాజీనామా చేయని వారు ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో రాజీనామా చేసి పట్టభద్రులను మభ్యపెట్టి దోచుకోవడానికి విద్యావంతులుగా వస్తున్న అభ్యర్థులను నమ్మవద్దన్నారు. ఇక్కడ మాజీ కార్పొరేటర్లు కన్నూరి సతీశ్‌కుమార్, తిరుమల, బీఆర్ఎస్ నాయకులు గొట్టం మహేశ్, షేక్ ఇంతియాజ్ అహ్మద్, రాజు, పూదరి శ్రీనివాస్, ఆవునూరి వెంకటేశ్ ఉన్నారు.

మంథనిలో కుటుంబం అదృశ్యంపై చర్చ..!

మంథని, ఫిబ్రవరి 25: మంథనిలో జ్యువెల్లరీ షాపు నిర్వహించే ఓ కుటుంబం కొద్ది రోజులుగా కన్పించకుండా పోయిన తీరుపై పట్టణంలో మంగళవారం చర్చకు దారితీసింది. స్థానిక వ్యాపార కూడలిలో రెండు జ్యువెల్లరీ షాపులు నిర్వహిస్తున్న ఓ కుటుంబం, తన ఇంటిని, షాపును వదిలేసి కొద్ది రోజులుగా కనిపించకుండా పోయిన తీరుపై ప్రచారం జోరందుకుంది. సదురు కుటుంబం ఇక్కడి నుంచి వెళ్లి పోయారా..? లేదా వేరే పని మీద బయటికి వెళ్లారా..? అనేది స్పష్టత లేదు. దీనిపై మంథని ఎస్ఐ రమేశ్‌ను వివరణ కోరగా సదురు కుటుంబంపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. ఇంటి ఓనర్ మాత్రం కిరాయి చెల్లించకుండా కన్పించకుండా పోయారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I Palle Srilatha (New Name) Previously MANTRI SATYADEVI (Old Name) W/o. Palle Rajashekar R/o. H.No. 2-88/A/3, Jawaharpet Vill. Ellanthakunta Mdl . Rajanna Sircilla Dist.TS. and Solemnly declare
NTK-00000

CHANGE OF NAME

★ Asiniparthy Nandaiah S/o. Ramaswamy H.No. 4-44, R/o. Yengal, Chandurthy Mandal Rajanna Sircilla Dist. Hereby by Declared I Have Changed My son name from Asiniparthy Kevin ken (Old Name) to **Asiniparthy Vikram** (New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఫిబ్రవరి25: కుటుంబం, దేశాభివృద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యమవుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మహిళా సాధికారత పోస్టర్‌ను కలెక్టర్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈనెల 24నుచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల చేతిలో సంపద, పొదుపు అధికంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ పొదుపు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చాక్‌పీస్ పై 109 శివలింగాలు

చాక్‌పీస్ పై చెక్కిన శివలింగాలు

ఓదెల, ఫిబ్రవరి 25: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్ చాక్‌పీస్‌లపై 109 శివలింగాలను చెక్కారు. దాదాపు 10గంటల పాటు శ్రమించి తయారు చేసి ప్రజలకు తన సూక్ష్మ కళ ద్వారా మహా శివరాత్రి శుభాకాంక్షలను తెలియజేశారు. ఒక సెంటీ మీటర్ ఎత్తు, సెంటీమీటర్ వెడల్పున్న చాక్‌పీస్‌లపై 109 శివలింగాలను స్కల్ప్చరింగ్ ఆర్ట్ ద్వారా గుండు పిన్ను సహాయంతో చెక్కారు. చాక్లెట్‌తో పాము, పెన్సిల్ గ్రాఫైట్ పై 4మిల్లీ మీటర్ల ఎత్తు ఉన్న శివలింగాలను కార్వింగ్ ఆర్ట్ ద్వారా తయారు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా రజనీకాంత్ చాక్‌పీస్‌ల పై అనేక చెక్కడాలు రూపొందించి పలు అవార్డులు పొందారు. చాక్‌పీస్‌ల పై శివలింగాలు చూసి పలువురు రజనీకాంత్‌ను అభినందించారు.

విశ్వభారతిలో ఫేర్‌వెల్ హంగామా

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

జ్యోతినగర్, ఫిబ్రవరి 25: విశ్వభారతి విద్యాసంస్థలోని ఎన్టీపీసీలోని విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థుల వీడ్కోలు పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ హెచ్ఎం నోయల్ జోసెఫ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జిలు జగన్, మధూకర్, ఆశాలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

రామగుండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల క్రీడా, సాంస్కృతిక దినోత్సవం, సెకండియర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల అభ్యున్నతి కోసం టెలీమానస్, యాంటీ డ్రగ్స్, హెల్త్ క్యాంపు, పేరెంట్స్ మీటింగ్స్, షీటీమ్‌పై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ మోహన్, రామగుండం జడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం ఆజ్మీరా శారదా, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

సింగరేణి ఓసీపీ-2 కార్మికుల ఉదారత

విరాళం అందజేస్తున్న ఓసీపీ-2 కార్మికులు

- బ్లడ్ క్యాన్సర్ బాలుడికి రూ.లక్ష అందజేత

హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలుడు

రామగిరి, ఫిబ్రవరి 25: ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 కార్మికులు తమ ఉదారతను చాటుకున్నారు. తోటి కార్మికుడు సామల రాంచందర్ మనవడు కనుకుంట్ల అశ్రిత్ (7) బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రెయిన్ బో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం రూ.15లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు చెప్పారు. ఈ విషయం తెలుసుకొన్న రాంచందర్‌తో కలిసి పని చేసే తోటి కార్మికులు, అధికారులు రూ.లక్ష వరకు విరాళాలుగా సేకరించి మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఇలాంటి సమయంలోనే మిత్రుడి కోసం ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం శుభ పరిణామమని, త్వరగా చికిత్స పొంది బాబు ఆరోగ్యంగా ఇంటికి రావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఓసీపీ-2 కార్మికులు తెలిపారు. ఇంకా సహాయం చేయాలనుకునే వారు సెల్ నంబర్ 8121459376కు ఫోన్‌పే ద్వారా అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపాటి శశికుమార్, ఎంఆర్సీ రెడ్డి, రామిండ్ల మనోహర్, మర్రి సంతోష్, రాజశేఖర్, జనార్ధన్, రామస్వామి, సదానందం, రవిశంకర్, రాయమల్లు, అరుణ్‌కుమార్, బండ సమ్మయ్య, పిడుగు సురేశ్ పాల్గొన్నారు.

భోజనం నాణ్యత లేకుంటే కఠిన చర్యలు

ముత్తారం, ఫిబ్రవరి 25: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తప్పవని పెద్దపలి డీఆర్డీవో కాళిందిని అన్నారు